

వ్యావహారిక భాషోద్యమానికి
మూలపురుషుడు.
- గిడుగు వెంకట రామమూర్తి

# జనస్వరం

అక్షరమే ఆయుధం

www.Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్యక్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.

సంపుటి : 01 | సంచిక : 49 | ఎడిటర్ : నరేష్ సాకే | ఈ - వారసంచిక ( 04-07-2021 ) | పేజీలు : 4

/ janaswaramNEWS / 9642067900

## వైద్య సేవలో ఉన్నవారిపై జూనియర్ అధికారులతో కర్ర పెత్తనం చేయించాలనుకోవద్దు



న్యూస్ ( జనస్వరం ) : పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు... మౌలిక వసతులు మెరుగుపరచాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఆ బాధ్యతను మరచిపోయి వైద్యులు, ఆరోగ్య సిబ్బందిపై కర్ర పెత్తనం చేసేందుకే ఉత్సాహపడటం దురదృష్టకరం. ప్రభుత్వ వైద్యులపై పెత్తనం చేసే అధికారాన్ని జాయింట్ కలెక్టర్-2కి అప్పగించడం ప్రభుత్వం తీసుకొన్న అనాలోచిత నిర్ణయం. జీవో నెం.64 ద్వారా వైసీపీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వైద్యులకు ఉన్న గౌరవాన్ని తగ్గిస్తుంది.

రోగులకు అవసరమైన సేవలను మెరుగైన రీతిలో అందించేందుకే ఆసుపత్రుల నిర్వహణ అంశాన్ని వైద్యుల పరిధిలో ఉంచారు. ప్రభుత్వం తగిన మౌలిక సదుపాయాలు కల్పించకపోయినా అందుబాటులో ఉన్నవాటితోనే సర్దుకొంటూ పేదలకు వైద్యాన్ని అందించేందుకు తపించే వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్నారు. జిల్లా ఆసుపత్రుల్లో కూడా సరైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇవ్వని ప్రభుత్వం.. ఆసుపత్రుల నిర్వహణ నుంచి వైద్యుల సర్వీస్ అంశాలు, బదిలీలు, పదోన్నతుల వరకూ అన్నింటినీ జూనియర్ ఐ.ఏ.ఎస్. అధికారుల చేతిలో పెడుతూ జీవో 64 ఇవ్వడం వైద్యుల స్థాయిని తగ్గించడమే అవుతుంది. ఈ జీవో ఫలితంగా ఆసుపత్రుల నిర్వహణ నుంచి రోగుల సేవల వరకూ ఏ విషయంలోనైనా తక్షణ నిర్ణయాల కోసం జూనియర్ అధికారి అనుమతి కోసం వేచి చూడక తప్పని పరిస్థితి వస్తుంది. అంతిమంగా పేదలు ఇబ్బందిపడక తప్పదు. జిల్లా స్థాయిలో ఆసుపత్రుల నిర్వహణ, పర్యవేక్షణకు వైద్య రంగంలో అనుభవం ఉన్న వైద్యుడిని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా గ్రూప్ 1 స్థాయిలో నియమించాలని నిబంధనలు చెబుతున్నా ఆ పోస్టును భర్తీ చేయడటం లేదు. పి.హెచ్.సి.ల నుంచి జిల్లా ఆసుపత్రుల వరకూ ఉండే పరిస్థితులు, వాటి నిర్వహణ, ప్రాంతాలవారీగా వచ్చే సీజనల్ వ్యాధులు, వాటిని ఎదుర్కోవడం లాంటివి సీనియర్ వైద్యులకు అవగాహన ఉంటుంది. అలాంటివారిని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా నియమించాలని ప్రభుత్వ వైద్యులు చెబుతున్నా పట్టించుకోకుండా.. జేసీ-2కి అధికారాలు అప్పగించడంలో ఆంతర్యం ఏమిటి? ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కొరత, మందులు సరఫరా లేకపోవడం ( మిగతా 2 లో )

## నిరుద్యోగులను మోసం చేసిన CM జగన్ పై కేసు నమోదు చేయాలని కోరిన గంగాధర నెల్లూరు జనసేన నాయకులు



చిత్తూరు ( జనస్వరం ) : గంగాధర నెల్లూరు మండల కేంద్రంలో నిరుద్యోగులకు అండగా జనసేన పార్టి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంఛార్జ్ యుగంధర్ పొన్న గారు పాల్గొన్నారు. అయన మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారు 2019 ఎన్నికల ముందు అనేక సభలలో 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తరువాత మాట మార్చి మడమ తిప్పారు. ఎన్నికల సభలలో, పోలీసు అమరవీరుల దినోత్సవం రోజున సంవత్సరానికి 6500 ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటన చేసారు. శాఖల వారీగా భర్తీ చేస్తున్నట్లు చెబుతున్నా పోస్టులు ఖాళీలు కూడా తక్కువ చేసి చూపించారు. పిపియస్సి ద్వారా భర్తీ చేయదగ్గ ఉద్యోగాలు ప్రతి యేటా భారీగా కాళీ అవుతూ వుంది. ఆ లెక్కలను ప్రభుత్వం ఎందుకు దాచి పెడుతుంది? రాష్ట్రంలో వేల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. DSC నోటిఫికేషన్ గురించి ఎందుకు మాట్లాడటం లేదు? సర్కార్ కు ఉపాధ్యాయ పోస్టులు నింపే ఉద్దేశం లేదు. అత్యంత విలువైన 5 సంవత్సరాల కాలం కోల్పోయారు. నిరుద్యోగ యువత దుష్ట రాజకీయ వలలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేసారు. కాబట్టి 30 లక్షల మంది నిరుద్యోగులను మోసం చేసి, మాటలతో మాయచేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ జగన్ మెహన్ రెడ్డి గారిపై ప్రజలలో కూడా చట్టం పట్ల సమాన భావన కలిగేటట్లు కేసు నమోదు చేసి, చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారికి లేఖను సమర్పించారు.

## భారతదేశ ఉప రాష్ట్రపతిని కలిసిన విశాఖ జిల్లా జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జులు



విశాఖపట్నం ( జనస్వరం ) : విశాఖపట్నం పర్యటనలో ఉన్న భారత దేశ ఉప రాష్ట్రపతి శ్రీ వెంకయ్య నాయుడు గారిని విశాఖ జిల్లా జనసేన పార్టీ గాజువాక నియోజకవర్గ ఇంచార్జ్లు కోనతాత రావు గారు, ఎలమంచిలి ఇంఛార్జి సుందరపు విజయ్ కుమార్ గారు, చోడవరం ఇంఛార్జి పీ.వీ. స్.ఎన్ రాజు గారు, భీమిలి ఇంఛార్జి డా. సందీప్ పంచకర్ల గారు, నార్త్ ఇంఛార్జి పసుపులేటి ఉషా కిరణ్ గారు మర్యాద పూర్వకంగా కలిశారు. వీరు సమావేశంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ మరియు విశాఖ జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉప రాష్ట్రపతి శ్రీ వెంకయ్య నాయుడు గారికి వివరించారు. వెంకయ్య నాయుడు గారు జనసేన నాయకులు చెప్పిన సమస్యలను ఓపికతో విని సానుకూలంగా స్పందించారు.

## కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నుండి జనసేన పార్టీలోకి చేరికలు



నెల్లూరు ( జనస్వరం ) : కావలి నియోజకవర్గం రైల్వే బిట్రగుంట లో తెలుగుదేశం పార్టీకి చెందిన లీడర్ షేక్ నూరుద్దిన్ ఈ రోజు జనసేన పార్టీలోకి చేరడం జరిగింది. కావలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జ్ అళహరి సుధాకర్ గారు కండువా కప్పి జనసేన పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ గారు మాట్లాడుతూ కావలి నియోజకవర్గం రైల్వే బిట్రగుంట లో తెలుగుదేశం పార్టీకి చెందిన లీడర్ షేక్ నూరుద్దిన్ జనసేన పార్టీలోకి చేరడం జరిగింది. కావలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జ్ అళహరి సుధాకర్ గారు కండువా కప్పి జనసేన పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ గారు మాట్లాడుతూ నూరుద్దిన్ ఎంతో కాలంగా బిట్రగుంటలో మంచి సేవా దృక్పదంతో రైల్వే పరంగా అయితే ఏమి ఊరు అభివృధి చెందాలి అనే మంచి దృడ సంకల్పంతో ఉన్న వ్యక్తి. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ గారి ఆశలకు ఆశయాలకు ఆకర్షితుడై పార్టీలోకి రావడము ఎంతో ఆహ్వానించ దగ్గ విషయం అని అన్నారు. ఇంకా ఎంతో మంది వివిధ ( మిగతా 2 లో )

## పేద కుటుంబానికి హిందూపురం జనసేన పార్టీ తరుపున ఆర్థిక సహాయం



అనంతపురం ( జనస్వరం ) : హిందూపురం లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఎర్రగుంట గ్రామానికి చెందిన పేద కుటుంబం కూతురు పెళ్లి నిర్వహించడానికి ఇబ్బంది పడుతుంటే హిందూపురం పట్టణ జనసేన నాయకులు మల్లెపూల మధు గారు నవ దంపతులిద్దరికి కావలసిన పెళ్లి బట్టలను, కొంత నగదును హిందూపురం జనసేన పార్టీ ఇంచార్జ్ ఆకుల ఉమేష్ గారి చేతులమీదుగా వారి కుటుంబానికి అందచేశారు. అలాగే పరిగి మండలం జనసేన పార్టీ నాయకులు సురేష్, శివ, నారాయణ స్వామి, సంజీవ స్పందించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆకుల ఉమేష్ గారు మాట్లాడుతూ జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో ఆయన అడుగు జాడల్లో నడుస్తున్న జనసైనికులను అభినందించారు.

గమనిక : మీకు కావాల్సిన న్యూస్ మీద క్లిక్ చేస్తే ఆ న్యూస్ కి సంబంధించిన తదితర వెబ్సైట్ లో న్యూస్ చదవగలరు.

## వైద్య సేవలో ఉన్నవారిపై జూనియర్ అధికారులతో కర్ర పెత్తనం చేయించాలనుకోవద్దు

( మొదటి పేజీ తరువాయి )

లాంటి విషయాలపై ప్రభుత్వ వైద్యులు బలంగా మాట్లాడే అవకాశం లేకుండా చేసేందుకే జేసీ-2కి డి.ఎమ్.అండ్ హెచ్.ఓ.కు ఉండే అధికారాలు, బాధ్యతలు అప్పగించారు. వైద్యులు తమ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమస్యలు, అవసరాల గురించి చెబితే జూనియర్ ఐ.ఏ.ఎస్.లకో, రెవెన్యూ అధికారులకో ఏ మేరకు అర్థం అవుతుంది. డి.ఎమ్.అండ్ హెచ్.ఓ. నియమాకాల్లో రాజకీయ ప్రమేయాన్ని తొలగించాలని సేవా దృక్పథం ఉన్న వైద్యులు కోరుతుంటే ఆ సంస్కరణల విషయాన్ని విస్మరించి జీవో 64 ద్వారా వైద్యుల గౌరవాన్ని వైసీపీ ప్రభుత్వం తగ్గించడాన్ని జనసేన పార్టీ ఖండిస్తుంది.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇన్ఫ్రాస్ట్రక్చర్ కల్పన బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా నెరవేరిస్తే సరిపోతుంది. ఇప్పటికీ పి.హెచ్.సి.ల్లోను, జిజిహెచ్ ల్లో పూర్తి స్థాయిలో మందులు అందించలేకపోతున్నారు. కోవిడ్ రోగులకు అవసరమైన అత్యవసర ఔషధాలు, ఇంజక్షన్లు కూడా సక్రమంగా సమకూర్చలేదు. ఆక్సిజన్ సరఫరాలోనూ, ఆసుపత్రుల్లో ఆక్సిజన్ పైపుల మరమ్మతుల విషయంలో విఫలమైంది. ఆ కీలక బాధ్యతలను వదిలిపెట్టి వైద్యుల విధుల్లో జోక్యం చేసుకోవడం సరికాదు. జీవో నెం.64 ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలి. వైద్యులు, ఆరోగ్య సిబ్బంది గౌరవాన్ని ఇనుమడింపచేయాలన్నదే జనసేన ఆలోచన.

## బేతంచెర్ల మండలంలో ‘ పల్లె పల్లెకు జనసేన ’ కార్యక్రమం



కర్నూలు (జనస్వరం):బేతంచెర్ల మండలంలో పల్లె పల్లెకు జనసేన కార్యక్రమంలో భాగంగా కొలుములపల్లె గ్రామంలో డోన్ నియోజకవర్గ నాయకులు బాలు యాదవ్ గారు పర్యటించి గ్రామ సమస్యల గురించి తెలుసుకోవడం జరిగింది. బాలు యాదవ్ గారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజా సమస్యల ఉన్నాయి. ముఖ్యంగా డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉందని అన్నారు. దీనిని “జనసేన పార్టీ” తరపున అధికారుల దృష్టికి తీసుకెళ్తామని సమస్య పరిష్కారానికి కృషి చేస్తాము అని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల కోసం, ప్రజా సమస్యలపై బలంగా పనిచేస్తుందని, పార్టీ అధికారంలోకి వస్తుంది అని చెప్పడం జరిగింది. అలాగే జనసైనీకులకు నియోజకవర్గ స్థాయిలో మరియు జిల్లా స్థాయిలో పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మండల నాయకులు మద్దయ్యనాయుడు, పరమేష్, నవీన్ మరియు కొలుములపల్లె గ్రామ జనసైనికులు రామకృష్ణ, స్వాములు, చంద్ర, మధు, మనోహర్, రాజు, హరిష్, సురేష్, నారాయణ పాల్గొన్నారు.

## రైతులు వద్ద సేకరించిన ధాన్యానికి తక్షణమే పరిహారం అందించాలని డిమాండ్ చేసిన తూర్పు గోదావరి జనసేన నాయకులు




తూర్పు గోదావరి (జనస్వరం): రాష్ట్రంలోని 2.48 లక్షల మంది రైతులు వద్ద నుంచి సేకరించిన ధాన్యానికి ప్రభుత్వం ఇవ్వాల్సిన 4 వేల రూపాయల కోట్లు తక్షణమే రైతులకు చెల్లించాలనే ప్రధానమైన డిమాండ్తో జనసేన పార్టీ అమలాపురం నియోజకవర్గంలో ఆందోళన చేయడం జరిగింది. అలాగే తూర్పుగోదావరి జిల్లాలో రైతులకు ప్రభుత్వం సుమారు 1450 కోట్ల రూపాయల బకాయి ఉంది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధాన్యం సేకరించిన మూడు రోజుల్లో రైతులకు వారి ఖాతాల్లో నగదు జమ చేస్తామని వాగ్దానం చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ రోజు మాట తప్పిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం 21రోజులలో ఆన్లైన్ పూర్తిచేసి రైతులకు బకాయిలు చెల్లించాల్సిన ప్రభుత్వం, నెలలు తరబడి బకాయిలు చెల్లించకపోవడం రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం. ఇటీవల కాలంలో రైతులు ఆందోళన చేయడంతో కొంతమేర వారి ఖాతాల్లో నగదు జమ చేసినప్పటికీ పూర్తిస్థాయిలో ఇంకా జమ చేయకపోవడం చాలా దారుణమన్నారు. అసలే రబీ పంటకు వడ్డీలకు అప్పులు చేసిన రైతులు ఇప్పుడు తొలకరిలో వంటలు వేయడానికి అప్పుల కోసం కాళ్లరిగేలా తిరుగుతున్నారని అయినప్పటికీ ప్రభుత్వానికి రైతుల పట్ల జాలి లేదని తక్షణమే రైతులకు చెల్లించాల్సిన పూర్తి బకాయిలు చెల్లించాలని ప్రధానమైన డిమాండ్ తో అమలాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జ్ మరియు గోదావరి పార్లమెంటరీ కమిటీ జాయింట్ కన్వీనర్ శెట్టిబత్తుల రాజాబాబు గారి ఆధ్వర్యంలో అల్లవరం మండలం తహశీల్దార్ కార్యాలయం ఎదుట, ఉప్పలగుప్తం మండలం తహసీల్దార్ కార్యాలయం ఎదుట, అమలాపురం రూరల్ మండలం తహశీల్దార్ కార్యాలయం ఎదుట, అదేవిధంగా పట్టణంలోని ఆర్డీఓ ఆఫీస్ కార్యాలయం ఎదుట నిరసన నిరసన తెలియజేసి విజ్ఞాపన పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పట్టణ అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్లు సర్పంచులు ఉప సర్పంచులు జనసేన పార్టీ సీనియర్ నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

## అక్రమ లేఅవుట్లు పై చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నపించిన బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు



గుంటూరు ( జనస్వరం ) : బాపట్ల నియోజకవర్గంలోని 3 మండలాలు & పురపాలక సంఘ పరిధిలో సుమారు 150 వెంచర్లు ఉండగా కేవలం ఏడు వరకు మాత్రమే అనుమతి ఉండటం ఆశ్చర్యకరం. భారీ స్థాయిలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమాలకు, అవినీతికి పాల్పడుతున్న కనీస చర్యలు తీసుకొని ప్రభుత్వ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు. ఈ విధమైన అనధికార వెంచర్ల వలన ప్రభుత్వము మరియు ప్రజలు నష్టపోతున్నారు. ఎక్కువ మొత్తంలో ముడుపులు ప్రభుత్వ అధికారులు & ప్రజా ప్రతినిధులు చేతులు మారడం వల్ల సెంటు భూమి కి 70 వేల రూపాయల నుండి లక్షరూపాయల వరకూ ప్రజలపై భారం పడుతుంది. ఇకనైనా మమ్మల్ని ఎవరూ చూడట్లేదు, ఎవరూ పట్టించుకోరు మేము ఏం చేసినా కానీ, ఏది చెప్పినా గానీ చెల్లుతుంది అని అనుకునే ప్రభుత్వ అధికారులు & ప్రతినిధులు కళ్ళు తెరిచి దీనిపై స్పందించి అక్రమ లేఅవుట్లు పై చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తుంది. నెల రోజుల వ్యవధిలో దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోని ఎడల న్యాయపరమైన పోరాటానికి తగిన ఆధారాలతో సిద్ధంగా ఉన్నాం. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు వెంకట శివన్నారాయణ గారు, పట్టణ నాయకులు ఆరమల్ల సుజిత్ గారు, ఆదిశేషు గారు ప్రసాద్ గారు, కొట్రా మణికంఠ గారు , పవన్ గారు , జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు అక్రమ దౌర్జన్యాల గురించి ప్రశ్నించిన జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇంఛార్జ్ అక్కల రామమోహనారావు (గాంధీ)



కృష్ణా ( జనస్వరం ) : కొండపల్లి మున్సిపాలిటీ, ఇబ్రహీంపట్నంలో కృష్ణ గోదావరి సంఘం రోడ్డులో కబ్జాదారులు అక్రమాలకు పాల్పడుతున్నారు. గట్టును తవ్వి ఇల్లు కట్టుకుంటున్నా కబ్జాదారులు ఆ ఇల్లు కడుతున్న స్థలం క్రింద మంచినీళ్లు పైప్ లైన్ వుంది. రేపు పైప్ లైన్ లీకేజ్ అయితే కట్టిన ఇల్లు నేలమట్టం జరుగుతుంది. ఆ ఇంట్లో వున్నా వ్యక్తులకు ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది, అధికారులుదా? ప్రభుత్వాన్నిదా అని ఆయన ప్రశ్నించారు. కొండపల్లి మున్సిపాలిటీ అధికారులు దీనిమీద చర్యలు తీసుకోవాలని అక్కల రామమోహనారావు (గాంధీ) కోరారు.

## కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నుండి జనసేన పార్టీ లోకి చేరికలు


( మొదటి పేజీ తరువాయి )

పార్టీల నుండి త్వరలో జనసేన పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారు అని అన్నారు. బోగోలు మండలంలో పార్టీని క్షేత్ర స్థాయి నుండి బలోపేతం చేయడానికి తను కృషి చేస్తానని, జనసేన పార్టీలో కావలి నియోజకవర్గ ఇంఛార్జ్ అళహరి సుధాకర్ గారి ఆధ్వర్యంలో పార్టీ లో చేరడం తనకు ఎంతో ఆనందంగా ఉంది అని నూరుద్దిన్ అన్నారు. సురేష్ కూడా ఈ రోజు అధికారికంగా జనసేన పార్టీలోకి అళహరి సుధాకర్ గారి ఆధ్వర్యం లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమములో కావలి టౌన్ ప్రెసిడెంటు పబ్బా సాయి, శివశంకర్, YVP రెడ్డి జనసేన నాయకులు, జనసైనికులు మరియు తదితురులు పాల్గొన్నారు.

## రాజంపేట మెడికల్ కాలేజీ రాజంపేట ప్రజల హక్కు : జనసేన యువ నాయకులు చెంగారి శివ ప్రసాద్



కడప ( జనస్వరం ) : రాజంపేట ప్రాంతంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలి అని జనసేన పార్టీ ఆధ్వర్యంలో డా.బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం దగ్గర జనసేన యువ నాయకులు చెంగారి శివ ప్రసాద్ ఆధ్వర్యంలో నిరసన ఏర్పాటు చేయడం జరిగింది. రాజంపేట మెడికల్ కాలేజీ రాజంపేట ప్రజల హక్కు అని ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది అని జనసేన యువ నాయకులు చెంగారి శివ ప్రసాద్ తెలియజేసారు. ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలం నుంచి మెడికల్ ఏర్పాటు చేస్తాము అని గత ప్ర భుత్వం, ప్రస్తుత ప్రభుత్వం చెప్పి ఇప్పుడు మెడికల్ కాలేజీ ఏర్పాటు ప్రకటన విషయంలో రాజంపేట పేరు ప్రకటించకపోవడం ఈ ప్రాంత ప్రజల మనోభావాలని పరిగనిలోకి తీసుకోకుండా ఆగౌరవ పరిచారు అని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా ఇక్కడ ప్రజలలు ఆరోగ్య పరంగా ఇతర ప్రాంతాల ఆసుపత్రిలకి వెళ్లి దోపిడీకి గురి అవ్వుతున్నారు అని అన్నారు. సరైన సమయంలో చికిత్సలు అందక ఎంతో మంది మృత్యువాత పడుతున్నారు. మెడికల్ కాలేజీ సాధించేంత వరకు ప్రజల పక్షాన నిలబడి జనసేన పార్టీ పోరాటం చేస్తుందని శివ ప్రసాద్ గారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ జనసేన నాయకులు కత్తి సుబ్బారాయుడు, పలుకురి శంకర్, మల్లికార్జున, సూరిబాబు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఐపిసి ని ప్రక్కన పెట్టి వైసీపీకి బానిసలుగా మారుతున్న జిల్లా అధికార, పోలీసు యంత్రాంగం : జనసేన పార్టీ నాయకులు ఆదాడ మోహనరావు



విజయనగరం ( జనస్వరం ) : జిల్లాలో ఐ.పి.సి. ని ప్రక్కన పెట్టి వైసీపీ కి బానిసలుగా ఇటు జిల్లా అధికారులు, అటు జిల్లా పోలీసు యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని జనసేన పార్టీ ఉత్తరాంధ్ర సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు ఆరోపించారు. కలక్టరేట్ ముందు హైకోర్టు ఆదేశాలను, ప్రభుత్వ అధికారుల ఆదేశాలను పెడచెవిన పెట్టి, ధిక్కరించిన వైస్సార్సీపీ నాయకుల ఆగడాలకు నిరసనగా కోవిడ్ నిబంధనలతో శాంతి యుతంగా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అధికార పార్టీకి చెందిన నాయకులు వారి స్వార్థం కోసం మండల, గ్రామ స్థాయి నాయకులను కోర్టు ఆదేశాలను, అధికారుల ఆదేశాలను ప్రక్కన పెట్టి నియంతల్లా వ్యవహరిస్తున్నారని అన్నారు. అందులో భాగంగా రెవెన్యూ పరిధిలోను మరియు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న భూములపై చెట్లను నరికివేత, అక్రమ నిర్మాణాలను చేయడాన్ని ప్రశ్నించిన ప్రజలపై దౌర్జన్యాలు చేయడం, అడ్డొచ్చిన అధికారులపై ఎమ్మెల్యే లకు ఫోన్లు చేసి జిల్లా అధికారులను బెదిరించడం మొదలగు సంఘవిద్రోహ చర్యలు చేస్తున్న ఎల్.కోట మండలం, చందులూరు గ్రామంలోను, విజయనగరం మండలం, తోటపాలెం, వైయస్సార్ నగర్ కాలనీలోను, కొత్తవలస మండలం చింతలదిమ్మ ఘటన లపై కోర్టు ఆదేశాలు ఉన్నా.. గతంలో జిల్లా అధికారులకు, మండల అధికారులు చర్యలు తీసుకోలేదు. పైగా వీఆర్వో స్థాయి వ్యక్తులకు లంచాలు ఇచ్చి తప్పుడు నివేదికలు సర్వే నెంబర్లు మార్చడం ద్వారా సమస్యలను పెంచుతూ పోతున్నారని దుయ్యబట్టారు. చందులూరు గ్రామానికి చెందిన ఎం.పి.పి.పాఠశాలను రైతుభరోసా కేంద్రానికి ఇచ్చారని, దీనికి వ్యతిరేకంగా గ్రామ ప్రజలు కోర్టుకు వెళ్లగా హైకోర్టు స్టే ఆర్డర్ ఇచ్చింది. అయినను స్టే ఆర్డర్ కోర్టు లో ఉందని ఆలోచించకుండా ఎటువంటి, ఎం.ఆర్.ఓ., మండల అధికారుల ఆదేశాలు లేకుండానే టేకు చెట్లను నరికివేసినారు. చందులూరు గ్రామస్తులంతా ఎం.ఆర్.ఓ మరియు పోలీసు వారికి ఫిర్యాదు చేయగా పోలీసులు వచ్చారు కానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అధికార పార్టీ నాయకులకు భయపడి ఇటు అధికారులు, అటు పోలీసులు ఐ. పి.సి. ని ప్రక్కన పెట్టి వైసీపీ కి బానిసలుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) భాస్కర్, జోయ్, మరియు చందులూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కనుసన్నల్లోనే అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపణ చేసిన తెలంగాణ జనసేన నాయకులు వంగ లక్ష్మణ గౌడ్



తెలంగాణ ( జనస్వరం ) : నాగర్ కర్నూల్ జిల్లాలో టిఆర్ఎస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే కనుసన్నుల్లోనే భూ అక్రమాలకు పాల్పడుతున్నారని, పేదల భూములను ఆక్రమించుకోవాలని చూస్తే సహించేది లేదని జనసేన పార్టీ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు వంగ లక్ష్మణ్ గౌడ్ గారు అన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని తాడూరు. మండల కేంద్రం శివారులో పేదల భూములను అక్రమించి డబుల్ బెడ్రూం నిర్మాణాల కోసం జెసిబితో చదును చేయించిన ప్రదేశాన్ని ఆయన బాధితులతో కలిసి పరిశీలించారు. స్థానిక సర్పంచ్ భర్త నాగర్‌కర్నూల్‌కి చెందిన రియల్ మాఫియాతో చేతులు కలిపి డబుల్ బెడ్ రూం నిర్మాణాల పేరుతో మా భూములను లాక్కుంటున్నారని బాధితులు లక్ష్మణ్ గౌడ్ కు వివరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ గౌడ్ గారు మాట్లాడుతూ గ్రామ శివారులో రైతు లక్ష్మయ్యతో పాటు మరి కొంత మంది రైతులకు 601 సర్వే నెంబర్‌లో లావణి పట్టా భూమి ఉందని, ఇందులో 60 ఏళ్లుగా వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు.. రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సర్పంచ్ భర్త జేసీబీతో పంట పొలాలను చదును చేశాడన్నారు. గతంలో డబుల్ బెడ్రూం ఇండ్లు రైతు వేదిక పక్కల నిర్మించేందుకు అధికారులు ప్రతిపాదనలు పంపారన్నారు. కేవలం రియల్ మాఫియా కోసం పేదలు సాగు చేసుకుంటున్న భూములను డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పేరుతో లాక్కోవాలని చూస్తు న్నారన్నారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి క్యాంప్ కార్యాల యానికి కూత వేటు దూరంలోనే ఈ తతంగమంతా జరుగుతున్నా ఆయన స్పందించక పోవడం దారుణమని అన్నారు. దీనిని బట్టి రియల్ మాఫియా వెనక ఎమ్మెల్యే హస్తం ఉందని ఆయన ఆరోపించారు. అదే ప్రదేశంలో బడాబాబులకు చెందిన ప్రభుత్వ భూమి ఉన్నా దాని వైపు కన్నెత్తి చూడకుండా పేదల భూములు లాక్కోవడం ఎంత వరకు సమంజ సమన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం ప్రతిపాదనలు పంపిన స్థలం కాకుండా మరో చోటుకు మార్చడంపై ఆంతర్యమేమిటో చెప్పాలని సర్పంచ్‌ని ప్రశ్నించారు... రైతులకు అండగా జనసేన పార్టీ ఉంటుందని వారి భూముల్లో డబల్ బెడ్ రూమ్ పేరిట ప్రజా ప్రతినిధులు ఎటువంటి కార్యకమాలు చేపట్టినా రైతు పక్షాన నిలబడి అడ్డుకుంటామన్నారు.

## జనసైనికుడి గృహ నిర్మాణానికి 50 సిమెంట్ బస్తాలు సహాయం చేసిన సఖినేటిపల్లి చిరు పవన్ సేవా సమితి



తూర్పు గోదావరి ( జనస్వరం ) : సఖినేటిపల్లి మండలం మోరిపోడు గ్రామానికి చెందిన రుద్ర రమేష్ ఇల్లు అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయి, సర్వం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న కార్యకర్తకు అండగా నిలబడి మనోధైర్యం నింపి అతను కొత్త గృహ నిర్మాణానికి అవసరమయ్యే సిమెంట్ను సఖినేటిపల్లి చిరు పవన్ సేవా సమితి సభ్యులు నామన నాగభూషణం గారి ఆధ్వర్యంలో సేవా సమితి సభ్యులు సహకారంతో 50 సిమెంటు బస్తాలను ఆ గ్రామ పెద్దలు, జనసేన నాయకులు, జనసైనికులు ఆధ్వర్యంలో రమేష్ కు అందించడం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో ఆయన అడుగు జాడల్లో నడుస్తున్న ఎందరో యువతీ, యువకులు చాలా మంది జన సైనికులుగా మారి నిరంతరం జనసేవలో తరిస్తున్నారు. ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాల్లో మేముసైతం అంటూ ముందుంటూ అభాగ్యులపాలిట ఆపద్బాంధవులై ఆపన్నహస్తం అందిస్తూ ఎంతోమందికి ఆదర్శంగా, మార్గదర్శకులుగా విశేష సేవలందిస్తున్నారు.

## వైసీపీ ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ కాలెండర్ పై నిరసిస్తూ జనసేన నాయకులు పేడాడ రామ్మోహనరావు



శ్రీకాకుళం ( జనస్వరం ) : ఇటీవల వైసీపీ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉద్యోగ కాలెండరుని నిరసిస్తూ విద్యార్థి సంఘాలు AISF, SFI, PDSU మరియు యువజన సమాఖ్య AIYF, DIYF, AP-NPS ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీకి జనసేన, బిజెపి ఉత్తరాంధ్ర సమన్వయ కమిటీ సభ్యులు పేడాడ రామ్మోహనరావు మద్దతుగా నిలిచారు. ఈ ర్యాలీని అడ్డుకున్న పోలీసులు ఆయా సంఘాల నేతలను, రామ్మోహనరావు తదితరులను అరెస్టు చేసి స్థానిక 2 టౌన్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. పేడాడ రామ్మోహనరావు గారు మాట్లాడుతూ ఉద్యోగ క్యాలెండర్ పేరుతో రాష్ట్రం లోని నిరుద్యోగులను మోసం చేశారని, ఈ రాష్ట్రం లో పుట్టడమే వారు చేసిన పాపమా? అని వాపోయారు. సత్వరమే ఖాళీలను భర్తీ చేస్తూ కొత్త క్యాలెండర్ ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో నిరుద్యోగుల పక్షాన పోరాటానికి జనసేన సిద్ధంగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## శ్రీకాకుళం జిల్లా, కొత్తూరు పంచాయితీలోని చెరువులోని అక్రమ నిర్మాణాలను అడ్డుకుంటామని హెచ్చరించిన జనసేన నాయకులు



శ్రీకాకుళం ( జనస్వరం ) : శ్రీకాకుళం జిల్లా, కొత్తూరు స్థానిక పాంచాయితీ పరిధిలో ఉన్న ప్రభుత్వ చెరువు(కంకర)లో అధికార వైకాపాకు చెందిన నాయకులు చేస్తున్న అక్రమ నిర్మాణాలపై జనసేన పార్టీ నేతలు ఆదివారం నాడు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు అశోక్, జయరాజ్‌లు మాట్లాడుతూ, అధికార పార్టీనేతల అక్రమాలకు అడ్డుకట్టవేసే వరకు ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కొత్తూరు పరిధిలోని సర్వే. నెం. 289లో ఉన్న ఒక ఎకరా ఏభై ఎనిమిది సెంట్ల ప్రభుత్వ చెరువులో ఎటువంటి అక్రమణలు చేసినా, అటువంటి వారిపై చట్టరీత్యా శిక్షార్హులు అవుతారని రెవిన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ చెరువులో నిర్మాణాలు జరగడంపై అధికారులకు కనిపించడం లే లేదా అంటూ ప్రశ్నించారు. ఈ పురాతన చెరువును నుండి కొత్తూరు ప్రాంతవాసులు త్రాగునీరు పొందుతున్నారని, అటువంటి చెరువులో కొత్తూరుకు చెందిన ఒక వర్గం నేతలు చెరువులో అక్రమ కట్టడాలకు ప్రోత్సహించడం వారి స్వార్ధానికి నిదర్శనమని అన్నారు. కొత్తూరు చెరువు సమస్య పరిష్కారం అయ్యేందుకు తమ పార్టీ అధినేతల దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి చెరువును కాపాడేందుకు ఆందోళనలు చేపడతామని జనసైనికులు హెచ్చరించారు.

## విశాఖ దక్షిణ నియోజకవర్గంలో ఆస్తి పన్ను పై జనసేన నాయకులు శివ ప్రసాద్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



విశాఖపట్నం ( జనస్వరం ) : విశాఖ దక్షిణ నియోజకవర్గం 37వ వార్డులో పందిరి శివప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పెంచిన పన్నులు సామాన్యుల పై ఎంతభారం అవుతుందో ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంచుతూ నిరసన వ్యక్తం చేశారు. జీవో నెం.197&198 లను రద్దు చేయాలని డిమాండు చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను, చెత్త పన్ను ముసాయిదా బిల్లును ఆమోదించకూడదని ఒంగోలు జనసేన నాయకులు మరియు వీర మహిళలు ధర్నా



ప్రకాశం ( జనస్వరం ) : ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం జరుగుతున్న సందర్భంగా పెంచిన ఆస్తిపన్ను, చెత్త పన్ను ముసాయిదా బిల్లును ఆమోదించకుండా ప్రభుత్వానికి తిరిగి పంపాలని ఒంగోలు జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలువ ఆధారిత వన్నుల పెంపు కోసం ఉద్దేశించిన ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 198 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు వైసీపీ నాయకులు పలు హామీలు ఇచ్చి స్థానిక ఎన్నికలు అవ్వగానే వైకాపా నిజస్వరూపం బయట పెట్టుకుందని జనసేన నాయకులు ఆరోపించారు. రాజకీయాలను పక్కన పెట్టి వైకాపా కార్పొరేటర్లు కూడా ఇంటి పన్నుల పెంపు, యూజర్ ఛార్జీలు విధింపుపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిట్టెం ప్రసాద్, అడుసుమల్లి వెంకట్రావు, రాయని రమేష్, కళ్యాణ్ ముత్యాల, బండారు సురేష్, పిల్లి రాజేష్, చెరుకూరి ఫణి, మధు బొందిల, తోట చక్రి, భూపతి రమేష్, రాజేష్ వడ్డీ, నరేంద్ర పోకల, నరేంద్ర, వెంకటేశ్వర్లు, మని, సుబ్బారావు మేడిశెట్టి, శ్రీను, వినయ్, సునీల్, సోహైల్, వసంత్, ఆగష్టిన్ మరియు జనసేన వీర మహిళలు ప్రమీల, కోమలి వాసుకి, అరుణ రాయపాటి, బొందిల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగిని ఆదుకున్న జనసేన గల్ఫ్ ఎన్ ఆర్ ఐ సేవా సంస్థ



కడప ( జనస్వరం ) : కడప నగరంలోని ఐటిఐ సర్కిల్ లో నివాసముంటున్న దూదేకుల హుస్సేన్ అనే వ్యక్తి జీవనోపాధి లేక కరోనా కష్టకాలంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుటుంబ పోషణ కష్టమైన సమయంలో కడప జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు శ్రీ పంద్రా రంజిత్ కుమార్ గారి సహాయం కోరగా జనసేన గల్ఫ్ ఎన్నారై సేవా సంస్థ వారిని సంప్రదించారు. ఆ సంస్థ ముఖ్యులు శ్రీ శెట్టిపల్లి వెంకట, ప్రసాద్ గుంటూర్ శంకర్, అబ్బన్న గారి రాజ, కందుకూరి పాములేటయ్య, శెట్టి సునీల్, శివ బంగారం, హరికృష్ణ, ఆనంగి ప్రసాద్, కొట్టే శ్రీహరి, మహేష్, గార్ల సహకారంతో కడపలో దూదేకుల హుసేన్ గారికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన గల్ఫ్ ఎన్నారై సేవా సంస్థ సభ్యులకు దూదేకుల హుసేన్ గారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజల సమస్యల పోరాటానికి పల్లెపల్లెకు జనసేన : ఆత్మకూరు జనసేన ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్



నెల్లూరు ( జనస్వరం ) : ఆత్మకూరు నియోజకవర్గంలో నిర్వహిస్తున్న పల్లెపల్లెకు జనసేన కార్యక్రమంలో భాగంగా... సంగం మండలంలోని జెండా దిబ్బ, మక్తాపురం, అన్నారెడ్డి పాలెం, దువ్వూరు గ్రామ పంచాయతీలోని గ్రామాలను సందర్శించి, అక్కడి స్థానిక సమస్యలను తెలుసుకొని జనసేన పార్టీ తరఫున ప్రజల పక్షాన పోరాడేందుకు మరియు జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు ఈ పల్లెపల్లెకు జనసేన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల తరఫున, ప్రజల కోసం జనసేన పార్టీ పనిచేస్తుందని అధికారంలోకి కూడా వస్తుందని, మీ గ్రామాలలో ఎటువంటి సమస్యలు ఉన్నా నాకు తెలపాలని, మీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పోరాడుతానని ఆయన అన్నారు.

## అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రి అనిల్ కుమార్ యాదవ్ రాజీనామా చెయ్యాలి : నెల్లూరు జనసేన నాయకులు




నెల్లూరు ( జనస్వరం ) : అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్ర మంత్రి అనిల్ కుమార్ యాదవ్ గారు నైతిక బాధ్యత వహిస్తూ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జనసేన పార్టీ ప్రతినిధులు యువజన విభాగం అధ్యక్షులు గునుకుల కిషోర్‌కుమార్ నేతృత్వంలో శుక్రవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో చాలాచోట్ల ముఖ్యంగా పెన్నానదిలో అక్రమంగా ఇసుక త్రవ్వకాలు, తరలింపులు జరుగుతున్నాయన్నారు. నెల్లూరుసిటీ, నెల్లూరు రూరల్‌కు సంబంధించి అధికార వైసీపీ నేతలు ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక అక్రమంగా తరలించేస్తున్నారన్నారు. నెల్లూరుసిటీలో తహసీల్దార్ అనుమతులు లేకుండా ఇబ్బడిముబ్బడిగా ఇసుక తరలించారని ఆరోపించిన జనసేన పార్టీ ప్రతినిధులు ఇళ్ళప్లాట్ అనుచరులు రూ. 100 కోట్ల విలువైన ఇసుకను తరలించడం జరిగిందన్నారు. గ్రీన్ ట్రిబునల్ అనుమతి లేనిదే నదీ పరివాహక ప్రాంతాలలో ఇసుక త్రవ్వకూడదన్న నిబంధనలు వున్నప్పటికీ నెల్లూరుసిటీ పరిధిలో యధాచ్ఛగా ఇసుక త్రవ్వకాలు, తరలింపులు జరిగాయన్నారు. కాంట్రాక్ట్ అనుమతులు పొందిన మంత్రి అనుచరులు ఇష్టానుసారంగా ఇసుకను తరలించారన్న జనసేన ప్రతినిధులు.అఖిలపక్షాలు స్థలాన్ని పరిశీలించేందుకు వెళితే జేసీబీతో గుంటలను పూడ్చే ప్రయత్నం చేశారన్నారు. త్రవ్వి తరలించిన ఇసుకలో ఒకశాతం మాత్రమే భగత్‌సింగ్ కాలనీలో లెవలింగ్‌కు ఉపయోగించి మిగిలిన ఇసుకను రాష్ట్రం దాటించారు అన్నారు.. ఇసుక కుంబకోణం గురించి నెల్లూరు ప్రజలకు మంత్రి అనిల్‌కుమార్‌యాదవ్ సమాధానం చెప్పాలన్నారు. ఈ దోపిడీపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. సహజ వనరుల దోపిడీకి పాల్పడ్డ అనిల్‌కుమా ర్‌యాదవ్ అందుకు నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ మేరకు నినాదాలు చేసిన జనసేన ప్రతినిధులు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు.

## వ్యవసాయ మంత్రి కురసాల కన్నబాబు గారికి జీడి రైతుల సమస్యలు పట్టవా??



శ్రీకాకుళం ( జనస్వరం ) : జిల్లా జీడి రైతాంగ సమస్యల సాధన సంఘం ఆధ్వర్యంలో పలాస కాశీబుగ్గ మహాత్మ గాంధీ గారి విగ్రహం వద్ద నిరసన దీక్ష కర్యక్రమానికి జనసేన పార్టీ తరపున హరీష్ కుమార్, శ్రీకాంత్ హాజరు అయ్యి వారికి పూర్తి మద్దతు తెలిపారు. ఇంత గొంతు చించుకుని రైతులు మద్దతు ధర అడుగుతుంటే వ్యవసాయ శాఖ మంత్రి కన్నా బాబు గారు కనీసం స్పందించకపోవడం దారుణం అని అసలు ఈ సమస్య ఒకటి వుంది అని మన వ్యవసాయ మంత్రి గారికి తెలుసునా అని జీడి రైతులు కోసం అన్ని పక్షాలు ఏకమై ప్రభుత్వం పై ఒత్తడి తీసుకు రావాలి అని ఈ సందర్భంగా అన్నారు. హాజరయిన ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే. మోహన్ రావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

జన స్వరం
అక్షరమే ఆయుధం
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా ? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా ? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా ? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

/ 9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl